ఈ విధంగా గోగినేని మణి తన కథలలో సంభాషణాశైలిని ప్రదర్శించారు. సంభాషణాశైలి వల్ల రచయిత చెప్పదలచుకున్న విషయాన్ని పాఠకునికి ఆయా పాత్ర ద్వారా చక్కని సన్నివేశాన్ని అల్లి సంభాషణలతో కథ యొక్క వేగాన్ని పెంచడానికి, విషయం సులభంగా అర్థం కావడానికి, వీలు కలుగుతుంది. అందుకే కథలలో సంభాషణా శైలికి అంత ప్రాధాన్యత ఉంటుంది. దీని వలన కథ ఒక దృశ్యరూపకంగా కళ్ళ ఎదుట సజీవ చిత్రంగా దర్శనమిస్తుంది. గోగినేని మణి ఈ శైలిలో సిద్ధహస్తులు అనడానికి ఈమె కథలే తార్కాణాలు.

## 5.4 ఇతివృత్త స్వీకారం :

ఇతివృత్త స్వీకారం విషయమొచ్చేసరికి నేటి కాలపు రచయితలు ఎక్కువమంది సమాజంలో తాము విన్నా, కన్న అంశాలు, వ్యక్తులకు సంబంధించిన విషయాల్నే ఇతివృత్తాలుగా తీసుకుంటారు. అయితే గోగినేని మణి కుటుంబ జీవనానికి సంబంధించిన కథలకు, స్వీకరించిన ఇతివృత్తాలలో మాత్రం ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. వాటి ప్రత్యేకత ఏమిటో కూడా అర్థమౌతుంది. మన దేశంలో కుటుంబ జీవనపరంగా గానీ సమాజ జీవనపరంగా కానీ నేటి ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల్ని తన కథలకు ముడి సరుకుగా తీసుకున్నారు.

సమాజంలో కొన్ని కుటుంబాలలో అత్తాకోడళ్ళ మధ్య అన్యోన్యత లేక ఎప్పుడు తగవులు పడుతూ ఉంటారు. కానీ గోగినేని మణి గారి కథల్లో "నేను మంచి దానిని కాదు", "అత్తగారు – కొత్త కోడలు" కథలు ఇందుకు భిన్నంగా ఉంటాయి. అత్త కోడలును కన్న కూతురి కంటే ఎక్కువగా చూస్తుంది. భార్యభర్తల మధ్య అన్యోన్య దాంపత్యానికి సూచనగా "విమల – ఆనందరావు", "పేరు మారింది" వంటి కథలు తార్కాణాలుగా ఉన్నాయి.

"పేరు మారింది" కథలో భార్య కోరికను తీర్చడానికి మలివయస్సులో మోకాళ్ల నొప్పుల నెపంతో విహారయాత్ర చేయటం కొత్తగా అనిపిస్తుంది. "వాస్తవం" కథలో వాస్తు మీద నమ్మకంతో దిగులుగా ఉన్న భార్యను భర్త అతడి స్నేహితుడి సహకారంతో సమస్యను పరిష్కరించటం. భార్య మాట విని తల్లిని అనుమానించి, అవమానించిన కొడుకు కథ "అమ్మ మన్నించవూ"లో చివరికి తన తప్పు తెలుసుకుని తల్లిని మన్నించమని కోరడం. ఇంటి పనులు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చనే ఇతివృత్తంతో "ట్రేడ్ సీక్రెట్ కథ"

సాగింది. భార్య, భర్తను ప్రేమ లేఖను రాయమని వేధించే కథ "ప్రేమలేఖ". సమాజానికి సేవ చెయ్యాలి అనే భావనతో సాగింది "వారసుడు" కథ.

ఇలా చాలా అంశాల్ని ఇతివృత్తంగా తీసుకుని మంచి సందేశాత్మక కథలు రాశారు. గోగినేని మణి కథలలో అనేక ఇతివృత్తాలు కథాంశాలుగా కనిపించటమే కాకుండా పాఠకుడికి వినోదంతో పాటు విజ్ఞానాన్ని, మనోనిబ్బరాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుంటాయి.

## 5.5 వర్ణనలు :

వర్ణన అంటే వివరించి చెప్పడం. ఏదైనా ఒక విషయాన్ని తీసుకుని రచయిత దానిని సర్వాంగ సుందరంగా, మనోరంజకంగా వివరించి చెబితే అది వర్ణన. వర్ణనలన్నీ వాచ్యార్థం, వచనార్థం కోసం జనించినవేనని చెప్పవచ్చు. వర్ణన స్పష్టంగా ఉండి భావం వ్యంగ్యంగా ఉన్నా సులభంగా అర్ధమయ్యేటట్లు ఉండాలి. వర్ణనలెప్పుడూ ఔచిత్యం కోసం ఉద్దేశించబడాలి.

"ఒక వస్తువు యొక్క సమగ్ర స్ఫూర్తిని తత్సంబంధ బహ్వాంశముల చేత కలుగజేయు ప్రయత్నమేది కలదో అది వర్ణన"[23] అని శ్రీరామకోటి శాస్త్రి గారు వెలిబుచ్చిన అభిప్రాయం ఈ సందర్భంగా గమనించదగింది.

ఒక విషయం గురించి వివరించి చెప్పేటప్పుడు కానీ పాత్ర చిత్రీకరణలో కానీ రచయిత తాను చేసిన వర్ణనలోని విషయతత్వాన్ని, పాత్రల భౌతిక, మానసిక స్థితుల గురించి చెప్పవచ్చు. రచయిత్రి గోగినేని మణి తన కథలలో ఏదైనా ప్రాంతాన్ని కానీ, స్థలాన్ని కానీ, వ్యక్తులను కానీ, వర్ణించే సందర్భంలో చాలా పరిమితి కన్పిస్తుంది. సంభాషణ, సన్నివేశాల సృష్టించినంత పరిధిలో వర్ణనలు చేయలేదని చెప్పవచ్చు. వారి కథలలో వర్ణన పరిధి మరియు పరిమితి గురించి చెప్పాలంటే ఒకటి రెండు వాక్యాల్ని మించి వర్ణనలు చేసినట్లు కనిపించదు. ఎక్కడో కొన్ని చోట్ల మాత్రం సంగ్రహంగా అంటే నాలుగయిదు వాక్యాలతో చేసిన వర్ణనలు మాత్రం కనిపిస్తుంటాయి. వర్ణనల విషయంలో గోగినేని మణిగారు తన ప్రత్యేకతని ప్రదర్శించారు.

వీరు కథను ప్రారంభించేటప్పుడు ప్రకృతి గూర్చిగాని, సంఘటనకు సంబంధించిన వాతావరణాన్ని గూర్చి గాని, పాత్ర ప్రారంభానికి సంబంధించిన విషయాన్ని గూర్చి గానీ

23. బలివాడ కాంతారావు నవలలు పరిశీలన – డా॥ యోహాన్‌బాబు – పుట 289

వర్ణనలో ప్రారంభించే పద్ధతి వీరి రచనలో కన్పిస్తుంది. ఈ వర్ణనలు ఆయా కథలకు మరింత శోభను కలిగించాయి. శరీరానికి ఆభరణాలు ఎంతటి శోభను కలిగిస్తాయో రచనలలో వర్ణనలు అంతటి శోభను కలిగిస్తాయి. అందుకే రచనలలో వర్ణనలకు అంతటి ప్రాధాన్యం ఉంటుంది. కవి యొక్క ప్రతిభను బట్టి వర్ణనలో వైవిధ్యం కన్పిస్తుంది. ఆ వైవిధ్యమే ఆ కథకు, ఆ రచయితకు గొప్పకీర్తిని తెస్తుంది. గోగినేనిమణి చేసిన వర్ణనలలో కొన్ని ప్రధానమైన వాటిని ఈ కింద పరిశీలించడం జరిగింది.

## వర్ణనలు :

"వాయుదేవుడు అలవోకగా పిల్లనగ్రోవి పూదుతున్నట్లుగా గాలి మెల్లమెల్లగా, అలలుగా సాగి వస్తోన్న చల్లని సాయంత్రం."[24]

"నీ మొహం ఇంత చింతపండేసి తోమిన ఇత్తడితపేలాలాగ తళతళలాడి పోతోంది."[25]

"ఆ చేతి గాజుల శబ్దం మధుర మంజుల నాదంలా నా మనసును అలరించింది."[26]

"వెండి కొండేదో ప్రవహిస్తున్నట్లు వెన్నల్లో మిలమిలలాడుతున్న ఏరు"[27]

"కత్తుల కర్మాగారంలాంటి ఇల్లు"[28]

"నిప్పులని రువ్వే చూపులు"[29]

"పాలవెల్లిలా కళకళలాడుతున్న మొహం"[30]

.........................................................................................................

24. గెలుపునాది కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 66

25. కళ్యాణరాగం కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 29

26. గాజులు తొడిగిన చెయ్యి కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 43

27. వారసుడు కథ – మొగలి పువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 110

28. పుడమి పులకించింది కథ – మొగలిపువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 131

29. మొగలిపువ్వు కథ – మొగలిపువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 15

30. ఎదురుదాడి కథ – ఎదురుదాడి మొగలిపువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 87

"పచ్చని ఆకుల మధ్య విచ్చుకున్న జాజిమొగ్గలా"[31]

"వరదలాంటి వెలుగు"[32]

"బీడులాంటి మనసులో పూలతోట వెలసినట్లు"[33]

"పరిమళాల ఉప్పెన"[34]

"ఆకుపచ్చని సిరుల మధ్య... నులివెచ్చని ఆశల పొదిరింటిలో... చూడచక్కని గువ్వల జంట"[35]

"సమస్యల చలిని కూడా సరదా కబుర్ల రగ్గుని కట్టుకొని ఎంజాయ్ చెయ్యాలి"[36]

"వేకువలో వెన్నముద్దలా ఉన్న దూడ"[37]

"పచ్చని పాదాలపై వెండి మువ్వల పట్టీలు తెల్లగా మెరిసిపోతున్నాయ్"[38]

ఇటువంటి అనేక వర్ణనలు గోగినేని మణి కథల్లో కనిపిస్తాయి. వీరి వర్ణనలో రమణీయత, చిత్ర ప్రదర్శన గల శైలి, సరళమైన భాషతో సహజ సుందరమైన భావాన్ని స్ఫురింపచేసే శక్తి వీరికుందని తెలుస్తుంది. అంతేకాకుండా పాత్రను కళ్ల ముందు నిలబెట్టే గొప్ప రచనా శైలి వీరి సొంతం. ఒక చిత్రకారుడు ఈమె కథలను చదివితే అతని కుంచె ముందు ఎన్నో జీవన చిత్రాలు క్షణాల్లో ప్రత్యక్షమౌతాయి.

---

31. ఎడారిలో వసంతం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 50
32. ఎడారిలో వసంతం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 55
33. ఎడారిలో వసంతం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 57
34. ఎడారిలో వసంతం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 57
35. ఇద్దరు-ఏకవచనం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 13
36. స్నేహం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 93
37. అమ్మ కావాలి కథ - మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 141
38. ప్రేమలేఖ కథ - తొలిచూపు కథా సంపుటి - గోగినేని మణి - పుట 15

## 5.6 నూతన పదబంధాలు :

గోగినేని మణి గారు రాసిన కథలలో కొన్ని కొత్త పదబంధాలు కనిపిస్తాయి. కొన్ని మాండలిక పదాలు, మరికొన్ని ఆయా ప్రాంతాలలో వాడుకలో ఉన్న పదాలు ఉన్నాయి. వీరు అనేక అంశాలను కథా వస్తువుగా తీసుకుని కథలను రాయడం వలన ఆయా పాత్రలకు తగ్గట్టుగా, ప్రాంతానికి తగ్గట్టుగా, ఆయా పదాలను కథలో సంభాషణల ద్వారా, సన్నివేశ కల్పనల సందర్భంలోను ఈ పదాలను ప్రయోగించి కథలకు ఒక విధమైన అందాన్ని తెచ్చారు. మాండలిక పదాలతో పాటు మారుమూల పదాలు కూడా వీరి కథలలో అక్కడక్కడా కనిపిస్తాయి. ఎంతో అనుభవంతో, భాషా పరిచయంతో రాసిన పదాలు వీరి కథలలో కొన్ని దర్శనమిస్తాయి.

కొత్త పదబంధాల్లో ఒక విధమైన మెరుపు ఉంటుంది. అందుకే అవి వెంటనే ఆకర్షిస్తాయి. ఎప్పుడు విననటువంటి, ఎవరూ ఊహించనటువంటి పదబంధాలు చదివిన వెంటనే ఆశ్చర్యం, ఆనందం, ఆలోచన కలిగిస్తాయి. కొంతమంది కవులు తమ ప్రత్యేకతను, భాషాజ్ఞానాన్ని ప్రకటించటం కోసం ఇటువంటి ప్రయోగాలు చేస్తారు. మరికొంతమంది రచయితలు ఒక కొత్త మార్గంలో ప్రయాణం చేయాలనే తపనతో కొత్త పదబంధాలను సృష్టిస్తారు. గోగినేని మణి కూడా కొన్ని నూతన పదబంధాలను సృష్టించారు. వాటిలో కొన్నింటిని ఈ క్రింద పరిశీలించడం జరిగింది.

### నూతన పదబంధాలు :

"ఆశ్చర్యాంబుధి = ఆశ్చర్యమనే సముద్రం"[39]

"అల్లీ బిల్లీ వారం = ఆదివారం"[40]

కుర్చీ స్నేహితుడు = ఆఫీసులో తనతో పని ఉండి పరిచయం కలుపుకున్నవాడు[41]

నీళ్ళగాబు = నీరు ఉంచే తొట్టె[42]

39. కల్యాణరాగం కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేనిమణి – పుట 29

40. స్వానుభవం కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 129

41. స్వానుభవం కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 130

42. అమ్మ కావాలి కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 141

పరధ్యానం పరదా = పరాకుగా ఉండడం [43]

శుష్కమందహాసం = ఏడ్వలేక నవ్వడం [44]

ఎకసెక్కాలు = వ్యంగ్యం [45]

గమ్మున ఉండడం = మౌనంగా ఉండడం [46]

జాగా = చోటు (ప్రదేశం) [47]

సోద్దెం = వింత [48]

ఆవేశం = ఆలసంయ [49]

కాకి బతుకు = ఏకాకిగా ఉండడం [50]

సొరకాయ ఖండాలు = సొరకాయ ముక్కలు [51]

జలాక్షరం = నీటి మీద రాత [52]

శిలాక్షరం = రాతి మీద రాత [53]

---

**43. అభిమాని కథ - మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 121**

**44. రాట్నం పిలిచింది కథ - మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 60**

**45. చుక్కమ్మ కథ - మొగలిపువ్వు కథా సంపుటి - గోగినేని మణి - పుట 33**

**46. చుక్కమ్మ కథ - మొగలిపువ్వు కథా సంపుటి - గోగినేని మణి - పుట 33**

**47. చుక్కమ్మ కథ - మొగలిపువ్వు కథా సంపుటి - గోగినేని మణి - పుట 34**

**48. చుక్కమ్మ కథ - మొగలిపువ్వు కథా సంపుటి - గోగినేని మణి - పుట 35**

**49. చుక్కమ్మ కథ - మొగలిపువ్వు కథా సంపుటి - గోగినేని మణి - పుట 38**

**50. అత్తగారు కొత్త కోడలు కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేని మణి - పుట 153**

**51. అత్తగారు కొత్త కోడలు కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేని మణి - పుట 154**

**52. స్నేహం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేని మణి - పుట 96**

**53. స్నేహం కథ - పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేని మణి - పుట 96**

మనసు అర = గదిలాంటి మనసు [54]

క(్ర)టాట = పశువులను కట్టే కొయ్య [55]

## 5.7 సామెతలు :

గోగినేని మణి రచనలలో ఉపయోగించిన సామెతల వలన ఆయా రచనలకు కొంత పుష్టి చేకూరింది. సామెతలు సాంఘిక చరిత్ర నిర్మాణానికి, సాంఘిక జీవిత నిరూపణకు ఆధారాలు, సామెతలను ఒక విజ్ఞాన గనితో పోల్చవచ్చు. సామెత సాంఘిక జీవితంలో విడదీయరాని అంశంగా చెప్పవచ్చు.

ఒక జాతి సంస్కృతి, సంప్రదాయాలలో ఆ జాతి, జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతి సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష, ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార, వ్యవహార, ఆర్థిక, రాజకీయ మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది, జాతీయాలలో, పలుకుబడులలో సామెతలలో పొందుపరబడి నడిపిస్తుంది.

సామెత అంటే సు+మిత. సు అంటే మంచి. మిత అంటే చిన్నది. చిన్నదైన ఒక వాక్యంతో ఎంతో విలువైన భావాన్ని కల్పించేది. "వాక్యం రసాత్మకం కావ్యం" అని విశ్వనాధుడు కావ్య నిర్వచనం చెప్పాడు. సామెతకు ఈ లక్షణం సరిగ్గా వర్తిస్తుంది. సామెతలు రసాత్మకాలు. సామెతకు పై మెరుగులే కాదు, భావం కూడా విస్తృతంగా ఉంటుంది. సామెతలు అనుభవసారాలు. ఎదుటి వాని గుండెలో సూటిగా నాటుకునే పదునైన బాణాలు. అల్పమైన పద బిందువులతో అనల్పంగా విస్తరించిన భావ సముద్రాలు. సామెతలు లేని భాష ఉండదు. అల్పాక్షరాలతో అనల్ప భావ వ్యక్తీకరణ ఆకర్షణ ఉండుటయే దానికి ప్రధాన కారణం.

"అల్పాక్షరాలలో అనల్పార్ధ రచన, అన్న వాక్యానికి సామెతలు ఉదాహరణలుగా ఉంటాయి. సామాన్యంగా సామెతలలో ఒక వాక్యం మాత్రమే ఉంటుంది. ప్రాచీన కళాత్మక అభివ్యక్తులలో సామెతలు ముఖ్యమైనది. అయితే సామెతలు ఎల్లప్పుడూ సంక్షిప్తంగానే ఉంటాయని అనుకోవడానికి వీల్లేదు. అతి దీర్ఘమై, గంభీరంగా అనుభవాన్ని అభివ్యక్తీకరించేటట్లు ఉంటాయి"[56] అని డా॥ ఆర్.వి.ఎస్. సుందరం గారు అన్నారు.

54. అభిమాని కథ - మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 124

55. అమ్మ కావాలి కథ - మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 141

56. ఆంధ్రుల జానపద విజ్ఞానం - డా॥ ఆర్.వి.ఎస్. సుందరం - పుట 165

గోగినేని మణి కథా సంపుటాలు మనసున మల్లెలు, తొలిచూపు, మొగలిపువ్వులలోని కథలలో ప్రయోగించిన కొన్ని సామెతలను పరిశీలించి ఈ కింద చూపించడం జరిగింది. ఒక భాషలో ఒక సామెత కాని జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆ జాతిలోని తలలు పండిన వారి అనుభవ రాశిని కాచి వడపోసి తీసిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు అవే భాషకు జీవనాడి. ప్రాణధాతువుల వంటివి.

**సామెతలు :**

"చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత మహదేవ"[57]

"నలుగురితో నారాయణ"[58]

"నిమ్మకు నీరెత్తినట్లు"[59]

"పొగలు కక్కడం"[60]

"దెబ్బకి దెయ్యం దిగడం"[61]

"తా వలచింది రంభ"[62]

"వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు"[63]

"శంఖంలో పోస్తే గాని తీర్థం కాదన్నట్లు"[64]

"తినబోతూ రుచులెందుకు"[65]

57. ఆ చూపు కథ – మనసుని మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 87
58. ఆ చూపు కథ – మనసుని మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 90
59. ఆ చూపు కథ – మనసుని మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 93
60. నైన్...ఒన్...ఒన్...కథ – మనుసున మల్లెలు కథాసంపుటి –గోగినేని మణి – పుట 12
61. నైన్...ఒన్...ఒన్...కథ – మనుసున మల్లెలు కథాసంపుటి –గోగినేని మణి – పుట 13
62. కల్యాణరాగం కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 25
63. కల్యాణరాగం కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 24
64. ట్రేడ్ సీక్రెట్ కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 49
65. ట్రేడ్ సీక్రెట్ కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 49

"చిక్కినమ్మ చక్కన"[66]

"దీర్ఘరోగి సగం వైద్యుడన్నట్లు"[67]

"బట్టతలకి మోకాలికి ముడిపెట్టినట్లు"[68]

"పెరటి చెట్టు వైద్యానికి పనికి రాదు"[69]

"నుదిట మీద రాత, చేతిలో గీత ఉండాలి"[70]

"అలకాపురిని కొల్లగొట్టినా అదృష్ట హీనుడికి దక్కేదేమి ఉండదు"[71]

"పొమ్మన లేక పొగబెట్టినట్లు"[72]

"ప్రేమలేందే పెట్టరు... పగలేందే తిట్టరు"[73]

"భర్త కొట్టినందుకు కాదు గానీ, తోడికోడలు నవ్వినందుకు"[74]

"ఏ పుట్టలో ఏపాముందో అన్నట్లు"[75]

"శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు"[76]

"పట్టు వదలని విక్రమార్కుడిలా"[77]

66. ట్రేడ్ సీక్రెట్ కథ– మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 51
67. వాస్తవం కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 49
68. వాస్తవం కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 46
69. వాస్తవం కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 50
70. నేను మంచి దానిని కాదు కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 78
71. నేను మంచి దానిని కాదు కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 78
72. నేను మంచి దానిని కాదు కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 78
73. నేను మంచి దానిని కాదు కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 80
74. నేను మంచి దానిని కాదు కథ – తొలిచూపు కథా సంపుటి – గోగినేని మణి – పుట 80
75. పేరు మారింది కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 54
76. పేరు మారింది కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 56
77. పేరు మారింది కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 56

"అరటి పండు ఒలిచి చేతిలో పెట్టునట్లు"[78]

"బాలవాక్కు బ్రహ్మవాక్కు"[79]

"సూదికోసం సూసుకుంటే దబ్బనం పోతాది"[80]

"కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు"[81]

"గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించటం"[82]

"మంత్రాలకు చింతకాయలు రాలతాయా"[83]

"కత్తిని పూలగుత్తికి పొంతనా"[84]

"వడ్డించిన విస్తరి"[85]

"బీరకాయ పీచు చుట్టరికం"[86]

"ఏకు మేకైనట్లు"[87]

"చేతులు కాలాక ఆకులు పట్టుకోవటం"[88]

---

78. పేరు మారింది కథ – మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 58
79. అపోహ కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 111
80. చుక్కమ్మ కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 39
81. షాక్ ట్రీట్‌మెంట్ కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 47
82. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 109
83. పుడమి పులకించింది కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 128
84. పుడమి పులకించింది కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 131
85. పుడమి పులకించింది కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 132
86. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 102
87. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 103
88. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 105

"చావు తప్పి కన్నులొట్టపోయినట్లు"[89]

"తోచి తోచనమ్మ తోడికోడలి పుట్టింటికి వెళ్ళిందన్నట్లు"[90]

"ఎంచుతుంటే మంచమంతా కంతలే"[91]

"ఏవో సామెత చెప్పినట్లు"[92]

"కీడెంచి మేలెంచడం"[93]

"నేలకి పోయింది నెత్తికి రాసుకున్నట్లు"[94]

"గుడ్డిలో మెల్ల"[95]

"పులి మీద పుట్ర"[96]

"అడ్డాలనాడు బిడ్డలు గాని, గడ్డాలనాడు కాదు"[97]

"అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠురం మేలు"[98]

"నిండా మునిగిన వాడికి చలేంటి"[99]

........................................................................................................

89. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 105

90. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 105

91. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 107

92. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 107

93. కీడెంచి కథ – మొగలిపువ్వు కథాసంపుటి – గోగినేని మణి – పుట 109

94. ఎడారిలో వసంతం కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 52

95. ఇద్దరు... ఏకవచనం కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 14

96. ఇద్దరు... ఏకవచనం కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 13

97. ముందుచూపు కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 121

98. స్నేహం కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 90

99. స్నేహం కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 92

"వడ్లగింజలో బియ్యపుగింజ"[100]

"అరటిపండు ఒలచి చేతిలో పెట్టినట్లు"[101]

"ప్రతి బియ్యం గింజ మీద తినే వాడి పేరు రాసి పెట్టివుంటుందట"[102]

గోగినేని మణి ఆయా కథలలో అవసరమైన చోట్ల సామెతలను ప్రయోగించి కథలకు మరింత పరిపుష్టిని కలిగించారు. సామెతల తర్వాత చెప్పుకోదగ్గది సన్నివేశ కల్పన. రచయిత్రి సన్నివేశ కల్పనలో తనదైన ముద్రను వేసుకున్నారు. చక్కటి సన్నివేశ కల్పనల ద్వారా కథల పట్ల పాఠకుడు ఆకర్షితుడయ్యేటట్లు చేశారు.

## 5.8 సన్నివేశ కల్పన :

సాధారణంగా రచయితలు ఏదో ఒక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని రచన చేస్తుంటారు. ఆ ప్రయోజనాన్ని పాత్రల ద్వారానో, సంఘటనల ద్వారానో సాధించాలంటే తప్పని సరిగా సన్నివేశ కల్పన చేయవలసి ఉంటుంది. కథా వస్తువు అందరికి తెలిసినప్పటికీ కథను ఏఏ సన్నివేశాలలో ఎలా మలచుకుంటూ పోతాడో అన్నది ప్రధానం. రచయిత కథను ఒక నిర్ణీత పద్ధతిని అనుసరించి ఆ కథ అదే విధంగా జరగడానికి అనుకూల సన్నివేశాన్ని కథలో నిక్షేపించి కార్యకారణాలకు ఒక రూపాన్ని ఏర్పరుస్తాడు. కొన్ని సమయాలలో కథలోని పాత్రల మనస్తత్వాన్ని కొన్ని ముఖ్యమైన సన్నివేశాల ద్వారా తెలియజేస్తుంటారు. మరికొన్ని సన్నివేశాలలో కేవలం కథకు మూలమైన ఒకానొక విషయాన్ని ఆధారంగా తీసుకుని సన్నివేశ కల్పన చేయవచ్చు లేదా పాత్రలకు సంబంధించిన సన్నివేశాలను మాత్రమే కట్టించవచ్చు. కొన్ని సన్నివేశాలలో సంభాషణలు కూడా ప్రాధాన్యం వహిస్తుంటాయి.

రచయిత్రి గోగినేని మణి సన్నివేశ కల్పనలో ఓ ప్రత్యేకత పాటించినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఆమె తీసుకున్న ఇతివృత్తాలకు కథాకథనంలో ఎలాంటి సన్నివేశాలు అవసరమో అలాంటి వాటినే కల్పించారు. కొంతమంది పెద్దలు చెప్పినట్లుగా సన్నివేశ కల్పనలో

---

**100. ఇంటర్వ్యూ కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 131**

**101. షాక్ కథ – పిచ్చుకగూడు కథాసంపుటి – గోగినేని మణి – పుట 79**

**102. మిత్రమా మన్నించు కథ – మనసున మల్లెలు కథాసంపుటి – గోగినేని మణి – పుట 114**

విశదీకరణాలు తప్ప అనవసర విస్తృతికి చోటుండకూడదన్న విషయాన్ని వీరు అక్షరాల పాటించనట్లుగా కూడా కన్పిస్తుంది. కథలలో పాత్రల ప్రవర్తనలు మరియు వాటి మనస్తత్వాలు మొదలైనవి సన్నివేశాల ద్వారానే బయటపడుతుంటాయి. గోగినేని మణి కథలలోని సన్నివేశాలు సమాజంలోని సామాజికుల జీవన విధానాన్ని పరిశీలించి కల్పించినట్లుగా ఉన్నాయి. కొన్ని కొన్ని సన్నివేశాలలో వాస్తవికత కూడా ప్రతిబింబిస్తున్నట్లు అనిపిస్తుంది. సన్నివేశ కల్పనలో స్థూలంగా ఓ పరిమితి పాటించినట్లుగా కూడా కనిపిస్తుంది. గోగినేనిమణి రాసిన కథల్లోని ప్రధానమైన కొన్ని సన్నివేశాలను ఈ క్రింద పరిశీలించడం జరిగింది.

## 5.8.1 తొలిచూపు కథలోని సినిమాహాలు సన్నివేశం :

తొలిచూపు కథలోని సినిమాహాలు సన్నివేశంలో ఇద్దరు స్త్రీల వ్యక్తిత్వాల మధ్య వ్యత్యాసాన్ని తెలియజేసేటట్లు కల్పించారు రచయిత్రి.

కథానాయకుడు రఘు నీరజను కాదని శారదను ఎందుకు పెళ్ళాడవలసి వచ్చిందో ఈ సన్నివేశం ద్వారా పాఠకునికి తెలియజేసారు రచయిత్రి.

"నీకు గుర్తుందా, ఆ రోజు నీరజతో సినిమాకి వచ్చినప్పుడు నువ్వా మీ అన్నయ్యతో వచ్చావు. నేనూ, నీరజ హాలులోకి వచ్చాం. నీరజ అన్నయ్య, తమ్ముడు కూల్‌డ్రింక్స్ తాగుతూ బయటనే వున్నారు. నెంబర్లు చూసుకుని కూర్చున్నాం. గోడ వారగా రెండు సీట్లు మిగలగా మావి వరసగా నాలుగు సీట్లు. నలుగురు పిల్లలు అంతా పది పన్నెండేళ్ళ కుర్రాళ్ళు కలిసి వచ్చారు. వాళ్ళవి మాకు అటు ప్రక్క రెండు, యిటు ప్రక్క రెండు కాబోలు, సీట్లు చూపించే బోయ్ మమ్మల్ని ఆ చివర రెండు సీట్లలో వరసగా కూర్చోమని వాళ్ళని నలుగురినీ వరసగా కూర్చోపెట్టి వెళ్ళిపోయాడు.

నీరజకు చాలా కోపం వచ్చేసింది. ఇంతలో నీరజ అన్నయ్య, తమ్ముడు వచ్చారు. నీరజ అన్నయ్యకు ఫిర్యాదు చేసింది. మనల్ని ఆ చివర సీట్లు తీసుకోమంటున్నాడు ఆ కుర్రాడు. మన నెంబర్ల ప్రకారం మనం కూర్చుంటాం గానీ మనమెందుకు మారాలి? నా మాట వినిపించుకోకుండా వాళ్ళని కూర్చోబెట్టి వెళ్ళిపోయాడు. ఆ పిల్లలే ఇద్దరు చివర కూర్చోవచ్చుగా! వాడినెలా పిలువు ముందు. ఇదేమిటో తేల్చు. కోపంతో బుసలు కొట్టినట్లుగా మాట్లాడింది. సీట్లు చూపించే బోయ్ వచ్చాడు. ఆ పిల్లలు లేచి నిలబడ్డారు.

మాకేం అవసరం అటు జరగటానికి! ఏమిటి నువ్వు చెప్పేది? మా నెంబర్లు చూడు అని విసురుగా అంది నీరజ. అతనేదో అనబోతుంటే ఆ పిల్లలకి అటు ప్రక్కన కూర్చున్న

నువ్వు చటుక్కున లేచి, లేచి నిలబడ్డ పిల్లలతో మీరిలా వరసగా కూర్చోండి. ఆ చివర సీట్లకు మేం వెడతాంలే” అని వచ్చావు. నీ వెనుకే మీ అన్నయ్యా వచ్చాడు.

ఆ పిల్లల్లో ఒక అబ్బాయి ‘నీతో థాంక్యూ ఆంటీ’ అంటే ‘నోమెన్షన్’ చెప్పి అతని బుగ్గ మీద చేత్తో తాకి చిరునవ్వుతో అటు ప్రక్కకి వెళ్ళిన నీలో ఆక్షణంలో ఏదో మెరుపు మెరిసినట్లుగా అపూర్వమైన అందం కనిపించింది.[103]

## 5.8.2 ప్రేమలేఖ కథలో సన్నివేశ చిత్రణ :

ప్రేమలేఖ కథలో కథానాయిక అరవింద. తనస్నేహితురాలు రమ్య పెళ్ళి నిశ్చయమవుతుంది. రమ్యకు కాబోయే భర్త రమ్యకు రాసిన ఉత్తరాన్ని చదువుతున్నప్పుడు అక్కడికి వెళ్ళిన అరవింద ఆ ఉత్తరాన్ని తాను కూడా చదువుతుంది. అలాంటి ప్రేమలేఖ తన భర్త భాస్కర్‌ను రాయమంటుంది. అందుకోసం కృత్రిమమైన ఎడబాటును కల్పించుకోవడానికి హైదరాబాద్‌లో ఉండే తన అన్నయ్య దగ్గరకు వెళుతుంది. భాస్కర్ ఎడబాటుకు గురై ప్రేమగా రాస్తాడనుకున్న లేఖ తిడుతూ రాస్తాడు. అరవిందకు ఆశాభంగమై, వెళ్ళకూడదని నిశ్చయించుకుంటుంది. ఆమెలో మార్పురావడానికి రచయిత్రి చక్కటి సన్నివేశం కల్పించారు.

భాస్కర్ దగ్గర నుండి వచ్చిన ఉత్తరాన్ని చదివిన అరవింద కళ్ళు తుడుచుకుంటూ బాల్కనీలోకి వస్తుంది. అటుగా వెళ్తున్న రమ్య కనిపిస్తుంది. అప్పుడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణతో అరవిందలో మార్పు వస్తుంది.

“అరవింద ఆశ్చర్యంతో ఏయే రమ్య, ఆగు అంటూ కేక పెట్టి హడావుడిగా క్రిందకు దిగి గేటు దగ్గరకు పరుగున వెళ్ళింది.

నేను అన్నయ్యకి ట్రాన్స్‌ఫరయితే పదిరోజుల క్రితం ఇక్కడకు వచ్చాను. నువ్వేమిటి ఇక్కడున్నావ్? ఎప్పుడు వచ్చావు.” అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

మా బాబయ్ నాకో ఉద్యోగం చూస్తే వచ్చి చేరాను వారం క్రిందట. ప్రస్తుతం వాళ్ళింట్లోనే ఉంటున్నా.

అదేమిటి, పెళ్ళికి ఇంకా ముహూర్తాలు పెట్టలేదా?

103. తొలిచూపు కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 13

పెళ్ళి కాన్సిలయిందిలే! నిర్జీవంగా నవ్వింది రమ్య. తప్పు ఇరువైపులా ఉందనుకో. వాళ్ళు అడిగినంతా మేం ఇవ్వగలమని వాళ్ళు, మేం ఇవ్వగలిగిన దానికంటే ఎక్కువ అడగరని మావాళ్ళూ అపోహ పడి నిశ్చయం వరకూ వచ్చేశారు. ఆపైన వివరంగా మాట్లాడుకునేసరికి వాళ్ళు మాకు అందరని అర్థమైంది. అతను కూడా పెద్దవాళ్ళకి ఎదురు చెప్పలేనంటూ చెప్పేశాడు.

అదేమిటీ! అంత ఇష్టంగా అన్ని ప్రేమలేఖలు రాశాడు...! అని అడుగుతుంది అరవింద. అవి ప్రేమలేఖలు కావు. అతని భాషాపాండిత్యాన్ని ప్రదర్శించే ఉత్తరాలు మాత్రమే. మనసు లేని మాటలకి విలువేముంటుంది! అందుకే ఆ ఉత్తరాలని చింపి పడేసి, వ్యాపకం ఉంటే మనసు కుదుటబడుతుందని చిన్నదయినా సరే వచ్చి ఉద్యోగంలో చేరాను. మావాళ్ళు మళ్ళా వాళ్ళ ప్రయత్నాలు మొదలుపెట్టారనుకో! విరక్తిగా నవ్వుతూ అంది రమ్య.

అరవిందకి షాక్ తగిలినట్లుగా ఉంది! ఊహాలోకంలో విహరిస్తున్న తన రెక్కలను ఎవరో నిర్దాక్షిణ్యంగా కత్తిరిస్తే, దబ్బున నేలమీద పడి దిమ్మెరపోయినట్లుగా అయిపోయింది.[104]

రమ్య మాటలు విని అరవిందలో మార్పు వస్తుంది. వెంటనే భర్త దగ్గరకు ప్రయాణం కడుతుంది. లేఖలో ప్రేమలేక పోయినా భర్త మనసు ఉంది అని గ్రహిస్తుంది. నాకోసం తపనతో రాసిన ఈ లేఖ చాలు అనుకుని తృప్తిగా భర్త రాసిన లేఖను దాచుకుంటుంది.

### 5.8.3 గాజులు తొడిగిన చెయ్యి కథలో స్త్రీల ఔన్నత్యాన్ని వివరించే సన్నివేశం:

"గాజులు తొడిగిన చెయ్యి" కథలో స్త్రీల ఔన్నత్యాన్ని తెలియజేయడానికి చక్కటి సన్నివేశాన్ని కల్పించారు రచయిత్రి. కథలో ప్రధాన పాత్ర ఉమాదేవి. తన భర్త పిచ్చి తగ్గడం కోసం తను పిచ్చిదానిలా నటిస్తూ వైద్యం చేయిస్తుంది. హాస్పటల్‌లో ఒక అబ్బాయి అతని మామ గూర్చి చెడ్డగా మాట్లాడుతుంటే అతడిని మందలించిన సన్నివేశం సహృదయ పాఠకుడికి ఆలోచింపచేస్తుంది.

"అవమానం చేస్తే చూస్తూ ఊరుకోవటానికి నేనేం గాజులు తొడుక్కోలేదు... పుట్టింటికి వెంటనే రైలెక్కించాను కొంచెం పొగరు తగ్గించుకోమని చెప్పి... బోడి బడిపంతులు కూతురికే అంత వుంటే మగాడిని నాకు ఉండదా...! బాబైనా మంచీ చెడ్డా కూతురికి చెప్పి తిరిగి

---

104. ప్రేమలేఖ కథ – తొలిచూపు కథాసంపుటి – గోగినేని మణి – పుట 21